# ఆలస్యం అమృతం విషం!

రచయిత్రి: యస్. సి. సాయిలీలా, బి. ఏ.

( గత సంచిక తరువాయి )

"ఒరే పిచ్చివాడా! ప్రతిపనీ నీ వాళ్ళతో చెప్పి చెయ్యాలేమిటిరా! నీ ఇష్ట ప్రకారం కానియ్. అనవసరంగా టైము తీసుకోక. ఏపని చెయ్యాలన్నా అర్జెంటుగా చేసెయ్యాలి" అంటూ రోడ్డుమీదికి నడిచాడు నారాయణ. వాడిని అనుసరించి నడిచానెమ్మదిగా.

బ్యాంకులో పని సరిగ్గా చేయకుండా వున్నాను. మనస్సెటో ఆలోచిస్తూనే వుంటోంది. మళ్ళీ ఆడపిల్ల అన్న లెటర్ అత్తవారింటి నుంచందుకుని కొంచెం బాధ పడ్డాను. సరే; ఎవరు పుట్టినా ఆపరేషన్ చేయించుకో మన్నాగదా! లెటర్లో ప్రకారం చేయించుకునే వుంటుందనుకొన్నాను.

ఈ కొత్త పాపాయికి విమల అని పేరు పెట్టిందమ్మ. ఎంతో ముద్దుగా వుంది చూడటానికి. జామపండు రంగులో వొంకు లొంకుల వొత్తు జుట్టుతో చూపరులనిట్టే ఆకర్షిస్తోందీ పాప. పెద్ద పిల్ల కమల చిన్న చిన్న మాటలు మాట్లాడుతోంది. అదీ ముద్దుగానే వుంది. పసిపాపలున్న ఇల్లు ఎందుకందంగా వుండదు? అందంగానే వుంది కానీ వాళ్ళకి సరియైన పోషణ జరగాలి కదా!

"ఏమండీ; ఫారెక్స్, మల్టీ విటమిన్ డ్రాప్స్; అమూల్ పాలడబ్బా కావాలండీ అర్జంటుగా ఈ రోజే" అంది ఒక ఆదివారం సరళ నాతో.

"ఒకవారం ముందుగా చెప్పక పోయావా సరళ నాతో? పూర్తిగా అన్నీ అయిపోయాక చెప్పు కుంటారా? నెలాఖరి రోజులు ఎక్కడి నుంచి తేగలను చెప్పు" అన్నబాధతో.

"చెప్దామనుకున్నానండి కానీ ఇంట్లో ఖర్చులు చూసి అప్పుడే అడగలేక పోయా" అంది చిన్నబోయిన మొఖంతో.

ఏం చేయాలి, ఎలా అప్పుపుట్టించాలి? నాన్నగార్ని అడిగా నెమ్మదిగా.

"నాదగ్గరెక్కడిదిరా" జవాబు.

బామ్మ నడిగా? "నేనేం కొండలు దాస్తున్నాననుకున్నావురా? మీరిస్తే కానీ, అర్ధో నాకు మూడుతోంది కాని" అంది నిష్ఠూరంగా.

అమ్మనడిగా? "ఏవుందిరా, ఒక్కసారి యేస్తై, అరవై రూపాయలు కావాలంటే నేనేం చెట్టునుంచి కోసిస్తాననుకున్నావా?" ఈసడింపుగా అంది. నాకు కళ్ళు మండిపోతోంది.

బి. పి. ఎక్కువైపోతోంది. నాకీమధ్య బ్లడ్ ప్లజర్ బాగా ఎక్కువైందని డాక్టరు చెప్పాడు మందులు వాడాలని అప్పుడే కంట్రోల్ కొస్తుందని చెప్పాడు. ఇంట్లో ఖర్చులకి డబ్బివ్వనా? నా మందులకే వాడుకోనా? నాకేం ఆస్తి పాస్తులేం లేవే? ఈ రెక్కాడితేగదా గతి?" రోడ్డు మీద నడుస్తున్నా ఆలోచిస్తూ.

"ఛ, ఒక్కళ్ళూ ఇంట్లో నాతో సహకరించేవాళ్ళు లేరుగదా? చెట్టంత తమ్ముడున్నాడు ఏం లాభం? ఫ్రెండ్సుతో జల్సాగా సినిమాలు, ఎందుకురా సినిమా అంటే? నువ్వేం నాకు డబ్బులివ్వటం లేదు, నా స్నేహితుల డబ్బుతోనే ఓసీగా వెళ్తున్నాని జవాబు. గట్టిగా మందలిద్దామంటే పోన్లేరా, చిన్నపిల్లవాడు. ఇప్పటి నుంచి వాడికి బాధ్యత లెందుకు? కాస్త హాయిగా తిరగనీ! ఇంక ముందూ మూందూ ఈ సంసార రొంపి ఎలాగూ తప్పదని బామ్మ, అమ్మ వాడ్ని సపోర్టు చెయ్యటం. నన్ను సపోర్టు చేసేవాళ్ళెవరు? సరళ రోజురోజుకి చిక్కిపోతోంది. ఇది వరకటి చెలాకీతనం లేదు. కళ్ళల్లో కాంతి తగ్గింది. హుషారు లేదు. ఏదో పోగొట్టుకున్నట్టు వుంటోంది ఇంట్లో. తెలిసిన స్నేహితులిళ్ళ కెళ్ళి అడిగాను.

"మాకు నెలాఖరుగదురా? మా ఇబ్బందులు మావి సారీ బ్రదర్" వాళ్ళ సమాధానాలు. నాలుగైదుగుమ్మా

లెక్క దిగి దిగి చివరికి నారాయణింటికెళ్ళాను.

"నాదగ్గర ముప్పై వున్నాయిరా, అంతకన్నా నర్థ లేను" అన్నాడు వాడు.

"ఆ ముప్పైతో ఏం వస్తుంది? పాలడబ్బా, మల్టీ విటమిన్స్, ఫారెక్స్ డబ్బా వస్తాయా? రావే?" ఆలోచించి పాలడబ్బా కొనుక్కెళ్ళి సరళ చేతిలో పెట్టాను ఆసాయంత్రం.

"మిగతావి?" ప్రశ్నార్థకంగా చూసింది నావైపు.

"తర్వాత చూద్దాం ముందిది మాత్రం దొరికింది" అన్నా.

"పొద్దున్నగా పోయి ఇప్పుడా రావడం? ఇంటి పిల్లల ఏడుపుని అదుపులో పెట్టే సరికి మాతాతలు దిగొచ్చారు అయినా పెంగుడితో టప్పాకో వాలి ముందుగా ఏదివుందో ఏది లేదో? అప్పటికప్పుడు చెప్తే ఆదివారం ఎలా పుట్టిస్తావ్ నువ్వు మాత్రం? ఈకాలం వాళ్ళకి తెలివి తేటలు శూన్యం" అంటూ సాధింపు మొదలు పెట్టారు అమ్మా, నాన్నా.

నా వోర్పు నశిస్తోంది. ఇంక ఆగలేకపోయాను. "ఆపండి" అంటూ ఒక్క కేక పెట్టాను.

"పొద్దున్నగా ఇంట్లోంచి పోయాను. అయ్యో అన్నం తిన్నాడా? లేదాని విచారించారా! మీ సాధింపులు మీ వేగాని! ఇంటి ఖర్చులు రోజూ చూస్తూ పిల్లల కివి కావాలని ముందుగా ఎలా చెప్ప గలుగుతుంది సరళ. మీ ఖర్చులు మీరేమైనా తగ్గించుకుంటున్నారా? లేదే! కుటుంబం పెరుగుతున్నా మీ ఖర్చులేం తగ్గలేదు. ఎలా పోషిస్తావన్న ఆలోచనేమైనా వుందా? మీ గొడవలు మీకే" అన్నా గట్టిగా.

"ఊరుకోండి బావుండదు" అంది సరళ నెమ్మదిగా

వాళ్ళిద్దరూ ఎంతసేపు గొణుక్కున్నారో ఆ భగవంతుడికే తెలుసు.

"చూడండి నా ఆరోగ్యం రోజురోజుకి పాడవుతోంది ఇది వరకటి బలం ఒంట్లో లేనందువలన ఇంటి పనులలో వాళ్ళకి సహాయం చెయ్యలేకుండా వున్నాను. దానికే వాళ్ళిద్దరూ ఇంత చిరాకు చూపిస్తున్నారు నామీద! ఇది నాచురల్ గదా! ఈ ఇద్దరు పిల్లలతో పోతోంది పొద్దున్నలేసినాక. వాళ్ళకి కోపంగా వుండకుండా ప్రేమ ఎలావస్తుంది నామీద? మీరేమిటలా అరిచారు వాళ్ళమీద. చాలా తప్పుపని చేసారు. అలా ఎప్పుడూ చేయకండి" అంటూ నన్ను మందలించింది సరళ.

నేనింట్లోంచి నెమ్మదిగా నడిచి ఎదురుగుండా వున్న పార్కుకెళ్ళి కూర్చున్నాను.

"అమ్మా, నాన్నా, ఏమనుకున్నారో? ఒంట్లో శక్తి ఓపికా రెండూ తగ్గగానే నాకు విసుగెక్కువ తోంది. దీనికి కంతటికీ కారణం డబ్బు. తడుచుదనంలో





జూపిటర్ వారి అత్యుత్తమమైన తయారింపులు!

- జూపిటర్ ఫైన్
- కట్టన్
- షోర్
- కూల్ టెక్స్
- విజయ్
- కాన్ మో

మీరు బనియన్లు కొనే ముందు "జూపిటర్" మార్కు వున్నదా అని చూచి కొనండి.

హైదరాబాదు - సికిందరాబాదు మినహా అన్ని చోట్లలో ఏజెంట్లు కావలెను.

................: తయారించువారు :................

Grams : JUPITOR Phone : 20670

**Jupiter Knitting Company**

**Lakshminagar Main Road,**

**TIRUPUR - 638 602.**


అడుగు పెడుతున్న పనివారి దగ్గరనుండీ, అన్నిటూ తండి పోయిన ముది తగ్గుల వరకూ, కొల్లాయి గుడ్డకు గతిలేని నిరుపేదల నుండి కోటికి పడగ లెత్తిన సంపన్నుల వరకూ అందరికీ ఒకటే ఆరాటం ఈ డబ్బుకోసం. బ్యాంకులో పనిచేస్తున్న నా పరిస్థితు లొక్కలాగే వున్నాయి, రిక్షాలాగుతున్న రిక్షావాడి పరిస్థితీ ఒక్కలాగే వుంది. మా ఇద్దరికీ తేడా ఏముంది?

నెలాఖరుకి ఇబ్బంది వస్తున్నా ఈ కుటుంబాన్ని నే ఈడ్చక తప్పదు. రిక్షావాడూ రోజు కూలి దొరక్క అప్పుడప్పుడు పస్తు పడుకుంటాడు ఎక్కడా అప్పు పుట్టక! ఆ కాలంలో అలా వుండే వాళ్ళం అంతపని చేసుకొనే వాళ్ళమని బామ్మ చెప్తూ వుంటుంది బాగానే వుంది. ఆకాలం ఆహారంలో బలం వుంది ఈ కాలపు ఆహారంలో బలం ఏది? ఈ కాలపు తిండిలో ఆ బలం ఏది? అందుకే మనుష్యులలా వున్నారు! అప్పటివాళ్ళ కండబలం ఇప్పటివాళ్ళ కండ మంటే ఎలా వస్తుంది? డబ్బుకోసం ఇప్పుడిలా పరుగులు పెడుతున్నారు జనం. ఆకాలంలో ఇలా పరుగులు పెట్టారా? తిన్న తిండి ఒక చోట కూర్చుని తింటూ వ్యవసాయమో, ఏదో ఒకపని చేసి కాలు మీద కాలేసుకుని కూర్చునే వారప్పుడు. ఈ పద్ధతి ఎక్కడుంది? ఇన్ని రకాల వాహనా లెక్కడున్నాయి? గ్రామాలొదిలి పొట్ట చేతబట్టుకుని ఉద్యోగాల కోసం పట్టణాలకి చేరుతున్నారు జనం. పొద్దున్న లేచి ఇంత తిండితిని పరుగులు పెట్టడం రాత్రి ఇంటికి చేరుకోవడం ఈనాటి మానవుడి పని. ఇప్పటికాలపు మానవుడి కున్న సమస్యలు, చికాకులు అప్పటి కాలం వాళ్ళకి లేవు. అందుకే వాళ్ళ కాయుర్దాలు ఎక్కువ. పళ్ళు పటుత్వంతో గట్టిగా వుండేవి. కళ్ళు చక్కగా కన్పించేవి. చెవులు బాగా విన్పించేవి. బామ్మ ఆకాలం ఆడవాళ్ళతో పోల్చి ఈకాలం వాళ్ళని తిడుతుంది కాని వాళ్ళ కండ బలం వీళ్ళకేది? ఇద్దరు పిల్లలు పుట్టగానే సరళ సరియైన ఆహారం లేక బక్కచిక్కిన జంతువులాగా తయారైంది.

బామ్మ ఇప్పటికీ బలంగా వుండి అన్ని పనూ ఓపికగా చెయ్య గల్గుతోంది. అనుకుంటూండగా "బాబూగారు గేటు తలుపులు మూసేస్తున్నా. తమరొక్కరే లోపలున్నారు" అన్నతోట మాలి పిలుపుతో టైము చూసుకున్నా వాచ్ లో. తొమ్మిదిన్నర అయింది. అబ్బ! ఇంత టైమయిందాఅని లేచి ఇంటికి బయలుదేరాను. అన్నం తిని గదిలో సరళ కోసం ఎదురు చూస్తూ పడుకున్నా.

సరళ నెమ్మదిగా గదిలో కొచ్చింది విమలని భుజాల మీదేసుకుని.

"కమలేది?" మా అమ్మగారి దగ్గర పడుకుందంటూ విమలని మంచం మీదపడుకో బెట్టి ఎందుకనో దొడ్లోకి



యువచిత్ర వారి

"త్రిశూలం"లో

కృష్ణంరాజు - శ్రీదేవి

పరుగెత్తింది. వాంతి చేసుకుంటున్న శబ్దం విని నే వెళ్ళి చూడగా సరళ వాంతి చేసుకుంటోంది.

"సరళా వాంతి చేసుకున్నా వేమిటి?" అన్నా గది లోకొచ్చాక.

"ఏం లేదు, మామూలే"

"మామూలంటే?" చెప్పు సరళా అన్నా కోపంగా.

"నాకిప్పుడు నాలుగో నెల"

"మరి, మరి నువ్వాపరేషన్ చేయించుకోలా"? ఆదుర్దాగా అడిగా.

"లేదండీ, మీ లెటర్ చదివి చేయించుకుందా మను కున్నా, కానీ మా అమ్మను, అమ్మమ్మ వద్దనేసారు. లేడీ డాక్టరు నేను బలహీనంగా వున్నానని ఆపరేషన్ చెయ్యాలని చెప్పింది".

"నా మాటమీద నీకంత నిర్లక్ష్యమన్నమాట".

"కోపం తెచ్చుకోకండి, పుత్రుడు పున్నమనరకం నుంచి తప్పిస్తాడని, కొడుకన్నివిధాల ఆదుకుంటాడని మా అమ్మమ్మ, మూడోసారి మొగపిల్లవాడు పుడ్తాడని, ఆపరేషన్ కొప్పుకోలేదండి. మా అమ్మ ఆమాటే అందండి. నేనాలోచిస్తుండగానే మీ అమ్మగారి లెటర్ అందింది, అందులో ఆపరేషన్ లాంటివి చేయించుకోవద్దని, వంశం నిలబెట్టటానికి మొగపిల్లవాడుండాలని, తలకొరివి పెట్టేది మొగపిల్లవాడేగాని ఆడపిల్ల కాదని వ్రాసారు. నిజమే కదండీ! ఇంతమంది మొగపిల్లవాడి కోసం ఆపరేషన్ వద్దంటున్నప్పుడు చేయించుకోడ మెందుకని మానేసానండి. మా లేడీ డాక్టరు కూడా మొగ పిల్లవాడుండాలని పెద్దవాళ్ళ మాటలు వినమని, ముగ్గురు పిల్లలు ఫరవాలేదని చెప్పిందండీ. మీతో నెమ్మదిగా చెప్పవచ్చని వూరుకున్నా. నాకు మొగపిల్లవాడు కావాల నుందండీ" అంటూ నా కాళ్ళు పట్టుకుంది. ఇంక నేనే మనగలను? జాలిగా చూస్తున్న సరళని చేతులు పట్టుకుని లేవదీసి నా గుండెల కద్దుకున్నాను.

నిండు నెలలతో, ఇద్దరు చిన్న చిన్న పిల్లలతో అవస్థ పడుతున్న సరళని చూస్తోంటే జాలిగావుంది. ఈ విషయం నారాయణతో చెప్పాను. "ఈ కాలంలో కొడుకేమిటి? కూతురేమిటి? ఎంతపని చేసిందిరా మీ శ్రీమతి. అసలే బలహీనంగా వుందంటున్నావ్! నెలలు నిండకుండా వాళ్ళవూరు పంపించెయ్"! అన్నాడు.

"మూడో పురుడుగదరా? పురిటికి పుట్టింటికెళ్ళ కూడదుట, ఇక్కడే డెలివరీట, మా అత్తగారొస్తారుట డెలివరీ టైముకి".

"పోరా, ఇక్కడ రిస్కెక్కువుంటుంది, మంచి




మా ప్రత్యేక తయారింపులు

♦ 100% ట్యాగ్, ♦ చందా, ♦ చోనా, ♦ సురైబ్, ♦ టిట్ టాఫ్, ♦ మెక్కా, ♦ మున్నా.

పై నుదహరించిన బనియన్లను అతి నాజూకైన రీతులలో తయారిస్తున్నాము. బనియన్లు కొనేటప్పుడు "ట్యాగ్" మార్కు వున్నదా అని చూచి కొనండి.

: తయారించువారు :

TYAG KNITTINGS
(Prop: S. Palanisami)
DEVANGAPURAM
TIRUPUR - 638 602.

★★

GANDHI TEX
15, B. S. S. Nagar, Devangapuram,
TIRUPUR - 638 602

టానిక్స్, పాలు మొదలైనవి తీసుకుంటోందా లేదా"?

"ఆ, ఏవో తీసుకుంటోంది".

"ఈసారైనా ఆపరేషన్ నువ్వు చేయించు లేదా నువ్వే చేయించుకో! ఇంకా ఆలస్యం చెయ్యక" అన్నాడు వాడు

కొన్ని రోజులయ్యాక–"సరళని హాస్పిటల్లోకి తీసుకెళ్ళారురా, మీ అత్తగారు, అమ్మాను. నీకు ఫోను చెయ్యమన్నారు మన పక్కింటిలోంచి చేస్తున్న" అన్న అమ్మ ఫోను బ్యాంకులో అందుకుని పర్మిషన్ తీసుకుని హాస్పిటల్ లో కడుగుపెట్టాను. మధ్యాహ్నం కావటం వలన ఎండ చాలా తీవ్రంగా వుంది. హాస్పిటల్ లోని సిస్టర్స్ నడిగి డెలివరీ రూమ్ దగ్గరకి వెళ్ళా నెమ్మదిగా.

"చూడండి, ఈ అమ్మాయి భర్త ఇంకా రాలేదా"?, అంటోంది లేడిడాక్టరు అప్పుడే.

"ఇదిగోనండి, మా అబ్బాయి! ఇప్పుడే వచ్చాడని" అమ్మ నన్ను చూపించిందావిడకి.

నన్ను ఇవతలగా పిల్చిందావిడ. "చూడండి, పెద్దవాళ్ళు కంగారుపడ్తారని చెప్పలేదు వాళ్ళతో. మీ వైఫ్ చాలా బలహీనంగా వుంది. డెలివరీ అవటం చాలా కష్టం. నా శాయశక్తులా ప్రయత్నిస్తాను. డోంట్ వర్రీ" అంటూ వెళ్ళిపోయిందావిడ.

నా ప్రాణాలు పైనేపోయాయి. ఏమిటంటోందీవిడ. సరళ లేకపోతే ఈ ఇద్దరి పిల్లల గతేంకాను? నాగతేమిటి? "హే భగవాన్! ఏమిటినాకీ పరీక్ష?" నా ఆలోచనలో నేను ఆలోచిస్తూ అటూ, ఇటూ ఆ వరండాలో తిరుగుతున్న నాకు "అమ్మా" అన్న కేక విన్పించింది. ఆ తర్వాత 'కేర్' మన్న ఏడ్పు నా చెవుల్లో పడింది. కాస్సేపటికి నా దగ్గరగా లేడి డాక్టరు వచ్చి "ఐయామ్ సారీ" అంటూ వెళ్ళిపోయిందావిడ అక్కడి నుంచి వడివడిగా.

(సంపూర్ణం)

---

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రం బాధ్యులు కాదు. —సంపాదకుడు.

---




మా స్టూడియో ప్రతినిధి ఎ. ఆర్. రామప్రసాద్, బి.కాం.

***

"పద్మశ్రీ రంజిత్ కుమార్"

తారకరామ పేనరులో దాసరి పద్మ సమర్పించే "పద్మశ్రీ రంజిత్ కుమార్" చిత్రం ప్రారంభమైంది.

ఈ చిత్రానికి ప్రధాననట సూత్రధారి నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు. మరొక ప్రధానపాత్రను మోహన్ బాబు పోషిస్తున్నారు. మరియు సుహాసిని జయసుధ, రావు గోపాలరావు, సత్యనారాయణ, అల్లురామలింగయ్య ఇతర పాత్రలను పోషిస్తున్నారు ఈ చిత్రాన్ని మూడు షెడ్యూల్లో పూర్తి చేస్తారు.

సంగీతం. రమేష్ నాయుడు, కెమెరా: వి.ఎస్.ఆర్. స్వామి.

"ఇంటింటికో చరిత్ర"

శ్రీ కట్టా సుబ్బారావుగారి దర్శకత్వంలో ఆదిత్యా ఆర్ట్స్ వారి "ఇంటింటికో చరిత్ర" చిత్రం శరవేగంతో తయారవుతున్నది.

ఈ రంగుల చిత్రంలో చంద్రమోహన్, బాబుగారూ, శాంతమ్మగా పండరీబాయి ప్రధానపాత్రలు పోషిస్తున్నారు.

రచన: డి. వి. నరసరాజు; సంగీతం: చక్రవర్తి, నిర్మాతలు: తాడి సత్యానందం; పుష్పాల ఆదినారాయణ రావు; నిర్వహణ: ఏడిద శ్రీహరి.

విజయలక్ష్మి మూవీస్ వారి అరవ చిత్రం!!

విజయలక్ష్మి మూవీస్ పతాకం క్రింద నిర్మించబడు